క్లుప్తంగా

సమ్మేటివ్-1 పరీక్షలు ప్రారంభం



కాకుమాను: మండలంలోని గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమ్మేటివ్ పరీక్షలను ఎంఈఓ కేఎఫ్ కెనడీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేటివ్ పరీక్షలు విద్యార్థుల ప్రగతిని తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల(బాలికల)పాఠశాలలో సీబీఎస్ఈ పరీక్షలు నిర్వహించారు. బుధవారం కాకుమాను స్కూల్ కాంప్లెక్స్, గురువారం చినలింగాయపాలెం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. హెచ్ఎం బి.సత్యం, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైభవంగా మహా కుంభాభిషేకం



పొన్నూరు: పట్టణంలోని సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానంలో స్వామి అష్ట బంధన మహా కుంభాభిషేక మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ఆలయ ధర్మకర్త లక్ష్మీ సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహణ కమిటీ సభ్యులు కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పరాశరం రఘునాథ బాబు నిర్వహణలో అర్చక బృందం ఉదయం విశ్వక్సేన ఆరాధన, అగ్నిమథనం, ఆది వాసములు, కుంభ ఆరాధన, ఆదివాస హోమం, అష్టబంధ సమర్పణ, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి మహాశాంతి అభిషేకము, స్నపనీ తిరమంజనం, మహా శాంతి హోమం, ఆదివాసం గ్రామ బలి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోశయ్య, లక్ష్మీ సరస్వతి దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆర్వీఆర్జేసీ ఎన్సీసీ విభాగానికి రెండు పురస్కారాలు

గుంటూరు రూరల్: ఆర్వీఆర్జేసీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ విభాగానికి రెండు పురస్కారాలు రావటం సంతోషకరమని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్సీసీ 76వ వార్షికోత్సవంలో గుంటూరు ఎన్సీసీ గ్రూప్ పరిధిలో ఆరు జిల్లాల్లో వివిధ కళాశాలల ఎన్సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారన్నారు. గుంటూరు ఎన్సీసీ గ్రూప్ నుంచి తమ కళాశాల ఎన్సీసీ బాలుర, బాలికల విభాగాలకు పలు పోటీల్లో రెండు పురస్కారాలు లభించాయన్నారు. ఎన్సీసీ ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మెరుగుపరుచుకోవడం, వ్యక్తిత్వ వికాసం వృద్ధి చేసుకోవడం, వివిధ సామాజిక సేవలను పరిశీలించి రెండు విభాగాల్లో పురస్కార, ప్రశంసా పత్రాలు అందజేశారన్నారు. ఈ పురస్కారాలు గుంటూరు ఎన్సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎస్ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందుకోవటం జరిగిందన్నారు. పురస్కార పత్రాలను అందుకున్న కళాశాల ఎన్సీసీ బాలుర, బాలికల విభాగాల ఆఫీసర్స్ లెఫ్టినెంట్ డాక్టర్ తారాచంద్, లెఫ్టినెంట్ డాక్టర్ ఉషాక్రాంతిలను అభినందించారు. కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఏఓ డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే

- పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య
- మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘననివాళులు

పొన్నూరు: సమాజంలో కుల వివక్షను, అంటరానితనం, అన్యాయాలను రూపుమాపిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. సామాజిక తత్వవేత్త, విద్యావేత్త మహాత్మా జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ మహమ్మద్, నాయకులు బొద్దులూరి రంగారావు, వట్టిప్రోలు రంగారావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి..

గుంటూరు రూరల్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మచిలీపట్నం పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ తెలిపారు. మంగళవారం నగరంలోని బ్రాడీపేటలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత క్యాంపు కార్యాలయంలో సంఘ సంస్కర్త, తత్వవేత్త, సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్పొరేటర్లు, చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



పొన్నూరు సెంటర్లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య



జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మేకతోటి దయాసాగర్

ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

గుంటూరు రూరల్: సమాజంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని గుంటూరు ఆర్డీఓ శ్రీకర్ సూచించారు. నగర శివారులోని బుడంపాడు గ్రామంలోని సెయింట్ మేరీస్ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు 'ఓటరుగా నమోదు - ఓటు హక్కు వినియోగం' సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) పై అవగాహన సదస్సు జరిగింది. ఆర్డీఓ మాట్లాడుతూ నేటి రోజుల్లో యువత ఎక్కువమంది ఓటుకు దూరంగా ఉంటున్నారని ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఇది తగదని వివరించారు. గుంటూరు ఈస్ట్ తహసీల్దార్ నగేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ద్వారానే సంక్షేమం సాధ్యం

- పలు గ్రామాలు, వార్డుల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు
- ఇంటింటికి తిరిగి సంక్షేమాన్ని వివరించిన నాయకులు

గుంటూరు రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అర్బన్ క్లస్టర్ - 2 కన్వీనర్ బండారు శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం అర్బన్ మండలం పరిధిలోని 40వ డివిజన్ పెదపలకలూరు రత్నగిరినగర్లో స్థానిక కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న 172 సచివాలయం పరిధిలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న అందించిన సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధికి అందించిన సంక్షేమ పథకాలను వివరించి వారి అభిప్రాయాలను సేకరించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా, పేద ప్రజలు సంక్షేమ పథకాలతో కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలన్నా మళ్లీ వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్పొరేటర్ సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో అమ్మకడుపులోని చిన్నారినుంచి ఆశీర్వదించే అవ్వాతాతల వరకూ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని తెలిపారు. జేసీఎస్ కన్వీనర్ పిల్లి నాగేశ్వరరావు, రాచకొండ ముత్యాలరాజు, ఆర్అండ్బీ డైరెక్టర్ పిల్లి మేరి, పసుమర్తి ఏలియా, షేక్ బుజ్జి, ముత్యాల శ్రీను, నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయమే జగనన్న లక్ష్యం..

గరికపాడు(కాకుమాను): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారని వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ అన్నారు. మండలంలోని గరికపాడులో మంగళవారం రాత్రి రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివరామకృష్ణ మాట్లాడుతూ అధికారంలో వచ్చిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న దేశ చరిత్రలో ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని ఆయన తెలిపారు. జడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్బేగం, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావులు మాట్లాడారు. కార్యక్రమంలో కాకుమాను సొసైటీ అధ్యక్షుడు కోండ్రు అప్పారావు, తెలగాయపాలెం సర్పంచ్ చింతల రాహేలమ్మ, గరికపాడు ఎంపీటీసీ పిచ్చమ్మ, ఎస్సీసెల్ మండల కన్వీనర్ గేరా పున్నారావు, పార్టీ నేతలు పైనేని నవీన్, సూరి, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

పొన్నూరు: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, పట్టణాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలన సాగిస్తున్నారని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని రెండో సచివాలయం పరిధిలోని 3, 30 వార్డులలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. రానున్న ఎన్నికలలో అన్ని విధాలుగా ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం వార్డులలో గత నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధి వివరాలతో ప్రచురించిన ప్రదర్శన బోర్డును వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నగదును నేరుగా ప్రజల అకౌంట్లో జమ చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కిందన్నారు. మున్సిపల్ మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతూ రెండు వార్డులలో సంక్షేమ పథకాల ద్వారా రూ.12.53కోట్లు అభివృద్ధి పథకాల ద్వారా రూ. 8.77 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు వట్టిప్రోలు రంగారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

చేబ్రోలు: అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నట్లు చేబ్రోలు మండల వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును అధికారులు, నాయకులు ఆవిష్కరించారు. గ్రామంలోని సెంటర్లో వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. జీడీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, పార్టీ నాయకులు కొక్కిలగడ్డ కిరణ్, మన్నెం వేణుగోపాలరావు, ఎస్ఎస్, బాలచంద్రయ్య, ఉయ్యూరు వెంకటేశ్వరమ్మలు మాట్లాడారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరిస్తున్న నాయకులు



గరికపాడులో మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ

నల్లపాడు 27వ డివిజన్లో...

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అంది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మరలా జగనన్నే ముఖ్యమంత్రిగా కావాలని అర్బన్ క్లస్టర్-1 కన్వీనర్ ఏటుకూరి విజయసారథి తెలిపారు. మంగళవారం 27వ డివిజన్ నల్లపాడు గ్రామంలో స్థానిక కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 169 సచివాలయం పరిధిలో జగనన్న ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ చేశారు. చల్లా వారిపాలెం సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మెట్టు వెంకటప్పారెడ్డి, కిషోర్రెడ్డి, పాపిరెడ్డి, కందుకూరి జ్యోతి, పెద్దిరెడ్డి సామ్రాజ్యం, బి.శివరామకృష్ణ, వెంకటేశ్వరెడ్డి, జి.నాగరాజు, బి.మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే జగనన్న ధ్యేయం..

పెదకాకాని: రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నంబూరు సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు గోళ్ళ జ్యోతి ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి సయ్యద్ సుబాని, మండల కన్వీనర్ చాగంటి మురళీమోహన్రెడ్డి, వక్ఫ్బోర్డు డైరెక్టర్ సయ్యద్ సుభాని, స్థానిక నాయకులు గోళ్ళ జోసఫ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నల అవినాష్రెడ్డి, పీఏసీఎస్ చైర్పర్సన్ భీమవరపు కోటిరెడ్డి, జొన్నల కరుణాకర్రెడ్డి, కూసం తిరుమల రెడ్డి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

రేపు శివాలయంలో మెగా వైద్యశిబిరం



పెదకాకాని: పెదకాకాని శివాలయంలో నవంబరు 30వ తేదిన ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఫౌండేషన్ గౌరవ చైర్మన్ వావిలాల రజనీ కాంత్శర్మ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి స్ఫూర్తితో నేత్రజ్యోతి కార్యక్రమాలు

- బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ
- వడ్లమూడిలో 767మందికి కళ్లజోళ్లు అందజేత

చేబ్రోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగుతున్నట్లు బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలో బజరంగ్ నేత్రజ్యోతి ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నేత్ర జ్యోతి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో 767 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ పేదల ఇంటి ముందుకే సంక్షేమ ఫలాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి తరహాలోనే బజరంగ్ ఫౌండేషన్ సేవలను కూడా పేదల ఇంటి వద్దకు తీసుకువెళుతున్నట్లు తెలిపారు. కళ్లజోళ్లు తీసుకున్న వారు క్రమం తప్పకుండా ధరించినట్లయితే భవిష్యత్తులో తలెత్తే కంటి సమస్యలు చాలావరకు తగ్గిపోతాయని సూచించారు.

నేడు వెంకటకృష్ణాపురంలో కళ్లజోళ్ల పంపిణీ..

పెదకాకాని: బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా ఈనెల 23న వెంకటకృష్ణాపురంలో నిర్వహించిన నేత్రజ్యోతి వైద్య శిబిరంలో అవసరమైన 555 మందికి కళ్లజోళ్లు సిద్ధం చేసినట్లు బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ తెలిపారు. వీరందరికి బుధవారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు మహిళలకు, 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పురుషులకు గ్రామంలోని పాత పాల కేంద్రం వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కళ్లజోళ్లు అందుకున్న వారితో ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ